

# మన నవలలు - మానభంగాలు

ఈమధ్య వచ్చిన ఒక నవలలో చదివాను.

నాయికకు పదహారేళ్ల వయసు. ఆమె సంధ్యవేళ ఒకరోజు ఒంటరిగా కూర్చుని వుంటుంది. అప్పుడొక దుష్టుడు వస్తాడు. అతని ఆలోచనలు చెడ్డవనీ, అతని చేష్టలు బాగుండవనీ ఆమెకు తెలుసు. అతను ఆమెని 'రేప్' చేస్తాడు. ఆమెకు ఏం జరుగుందో తెలిసేలోగా అంతా అయిపోతుంది. ఆమె చేతిలో అయిదు రూపాయల కాగితం నలిగి వుంటుంది. ఇది ఎలా సంభవం? ఏం జరుగుతోందో తెలుసుకునేలోగానే మానభంగం జరిగిపోయిందా? రేప్ అంత సులువుగా, మంచినీళ్లప్రాయంగా జరిగిపోగలదా? ఆ జవ్వని చలనం లేని బొమ్మ!

ఈ నవల చదివిన రెండు రోజులతర్వాత ఒక ఇంగ్లీషు పేపర్లో పడిన సంఘటన ఒకటి ఆకర్షించింది. తమిళనాడులో, ఒక పల్లెటూరులో పదేళ్ల అమ్మాయి ఒక రోజు తన యింటి ముందు వరండాలో పడుకుని నిద్రపోతూ వుంది. ఓ 28 ఏళ్ల యువకుడు రెండవ ఆట సినిమా చూసి వస్తూ, ఏం బుద్ధి పుట్టిందో ఆ అమ్మాయి దగ్గిరికి వెళ్ళి 'రేప్' చెయ్యాలని చూశాడు. ఆమె లేచి గట్టిగా కేకలు వేసింది. ఆ గొడవకి యిరుగూ, పొరుగూ లేచి, అతనిని పట్టుకుని బంధించి, నిలువునా కాల్చి చంపేశారు.

ప్రాణభయం లాంటిదే మానభంగం. ప్రాణం తియ్యడానికి ఎవరేనా వస్తే, మొండి ధైర్యంతో ఎలా పోరాడుతారో, మానభంగం జరగబోతున్నప్పుడు స్త్రీ కూడా అలాగే పోరాడుతుంది.

హత్య చెయ్యడం సులువు కాదు. చంపబోయేవ్యక్తి మీద ఎంతో పగా, కసీ వుండాలి. ఆ పగా, కసీ మనిషిలో పశుత్వాన్ని రేపి, హత్య చెయ్యడానికి పురి కొల్పుతాయి; అన్నిటికీ మించి అతిధైర్యం కావాలి. మానభంగం ఒకరకం హత్యలాంటిదే. హత్యలో శరీరాన్ని వధిస్తే, మానభంగంలో శీలం హత్య చెయ్యబడుతుంది. మానభంగం చెయ్యాలంటే స్త్రీ మీద ఎంతో కోరిక వుంటే చాలదు. దానికి తోడు నీచత్వం, పశుత్వం వుండాలి. శీలం పోయిన స్త్రీ ఎంత బాధ పడుతుందో, మానభంగం చేసిన పురుషుడికీ పాపభీతి, మానసిక వ్యధ వుంటాయి. అన్నిటికంటె పురుషుడికి కావలసింది రహస్యం. నలుగురికీ తెలియకుండా వుండటం. స్త్రీ తనకి సహకరిస్తుందని కానీ, అది అత్యంత ఏకాంత ప్రదేశం అని కాని తెలియనిదే పురుషుడు స్త్రీని మానభంగం చెయ్యడానికి ముందుకి వురకడు. అందుకనే మానభంగాలు ఎప్పుడు పడితే అక్కడ, అతి సులువుగా జరిగిపోవు.

ఇక స్త్రీ విషయం; మహాత్మాగాంధిగారు ఒకసారి స్త్రీల స్వాతంత్ర్యం గురించీ స్వేచ్ఛ గురించీ రాస్తూ భగవంతుడు స్త్రీకి గోళ్లూ, పళ్లు ఎందుకు యిచ్చాడు? తనని తను రక్షించుకోడానికి, అన్నారు.

స్త్రీ తనకి మానభంగం జరగకుండా రక్షించుకోగలదు. గోళ్లతో గిల్లి, పళ్లతో రక్కి, కాళ్లతో తన్ని, పోరాడి, పురుషుడి నించి రక్షించుకోగలదు. స్త్రీ సహకారంలేనిదే పురుషుడు ఆమెతో సంభోగించలేడు. ఈ విషయం పెళ్లైన ప్రతి వ్యక్తీ గ్రహించవచ్చు. రేప్ సులభం కాదు. స్త్రీ తనని తను రక్షించుకోవాలనే వూహ వున్నదైతే తప్పక ప్రతిఘటించగలదు. అరచి, గోల చేసి తప్పించుకోగలదు.

రేప్ జరిగింది అంటే రెండు కారణాలు కనిపిస్తాయి. 1. స్త్రీ సహకారం; ఆమెకి మనసులో ఎక్కడో సంభోగం మీద కుతూహలం, యిష్టం వుండవచ్చు. దానితో పురుషుడికి సహకరించవచ్చు. అప్పుడది రేప్ కానేకాదు. 2. లేదా మగవాడు ఒకడుకాక, యిద్దరు ముగ్గురై వుండి, నిజమైన క్రూరత్వం పశుబలం వుపయోగించి, ఆమెని అశక్తురాలిని చెయ్యవచ్చు.

అంతేగాక ఒక పురుషుడు, ఒక స్త్రీని మానభంగం చెయ్యడం కష్టం. ఏ పిస్టలో చూపించి, ప్రాణం తీస్తానంటే, ప్రాణం మీద తీపికొద్దీ ఆమె లొంగిపోవడంలాంటిది వేరే సంగతి.

పోతే, మన కథలలో, నవలలలో మాన

కొలిపాక రమామణి

భంగాలు అతి సులువుగా జరిగిపోత ట్లు రాయడంలో ఎంతో అనర్థం వుంది. ఇది స్త్రీలలో, ముఖ్యంగా ఎదుగుతున్న మ్మా యిలలో భయం కలిగిస్తుంది. స్త్రీ తన తను రక్షించుకున్నట్టు చూపించాలిగాని, ఆమె యిట్టే లొంగిపోయినట్టూ, పతనమైపో ట్టూ చిత్రించడంలో అర్థం లేదు. ఇది అను ముందుకు నడిపించదు. అశక్తు గా, అబలగా చిత్రించి స్త్రీలను బలహీ ుగా మారిస్తే, మనం ముందుకు నడిచే దె ుడు? అన్ని రంగాలలో స్త్రీ పురుషుడికి మరు నిలిచినట్లే, మానభంగం జరుగబోయే సమ యంలో ధైర్యంగా పోరాడి, శీలాన్ని తను రక్షించుకోగలదు. హిందూ స్త్రీకి నం ఎంతో విలువైనది. బిడ్డను ఎవరేనా లా ని వెళ్ళిపోతూ వుంటే, తల్లి వూరుకుం దా? వెర్రి ఆవేశంతో విజృంభించదా? లాగే అతి విలువైన మానం పోతూ ంటే, అదరి అంత మౌనంగా ఎలా లొంగిపో ంది? అది అర్థం కాని విషయం. తన నం కాపాడుకోవాలనే భావం గట్టిగా వుం , స్త్రీ ఎలాంటి సాహసమైనా చేసి, పు షుణ్ణి తంగనరిచి, బయటికి త్రోలగలదు.

ఇక పోతే రేప్ జరిగిన వెంటనే డుపు వచ్చినట్లు మన సినిమాలలో. కధలలో చూపి స్తారు. ఒక్కసారి స్త్రీ, పురుషుడు క సుకు న్నంతలో కడుపు వచ్చేస్తుందా? ఎ డో నక్క తుగా రావచ్చు. వైద్య శాస్త్రిల ద్వారా పరిశీలిస్తే యిలా కడుపు రావడం క ంచెం అసహజంగానే కనిపిస్తుంది.

మానభంగం జరిగిన తర్వాత స్త్రీ యింక పతనమైపోయినట్టూ, వేరే రిలేక వేశ్యగా మారిపోయినట్టూ కూడా చిత్ర స్తారు. ఒకసారి మానభంగం జరిగితే, వారికి వేశ్యా వృత్తేగతా? అత్యంత నికృష్టమైన వేశ్యా వృత్తిని చేపట్టేకంటే, యింక మార్గం లేదా? కూటికోసం కోటి విద్యలంటారు. ఏ ఒక వృత్తి చేపట్టవచ్చే? ఒక స్త్రీ ప నానికి సంఘం కారణం అంటారు. సంఘం అంటే ఏమిటి? వ్యక్తుల సమూహం. మన దరం సంఘంలో ఒక భాగమే.

గట్టిగా, మన కాళ్ల మీద మనం నిలబడితే సంఘం దుమారానికి కదలకుండా, పడిపో కుండా, స్థిరంగా నిలబడగలం. వ్యక్తికి మనోబలం ముఖ్యం. అది వుంటే తన మార్గం, సవ్యమైంది తాను వెతుక్కోగలదు. ఎవరి పతనానికి వారే బాధ్యులు. ఇంకొకరిని తప్పుపట్టి, అనవలసిన పని లేదు. మానసిక బలం, ధైర్యం ముఖ్యం. దానితో ఎవరి జీవితాన్ని వారు బాగుపరచుకోగలరు.

మానభంగానికి వేశ్యావృత్తి పరిష్కారం కాదు. అలాంటి పరిష్కారాన్ని చూపి, స్త్రీలని క్రిందికి లాగుతున్నారు. *

